

# కాంగ్రెస్ అంటే ఇండియన్ నేషనల్ క్లబ్ పార్టీ

హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధిః కాంగ్రెస్ పార్టీ ఎంపీ రాహుల్ గాంధీపై టీఆర్ఎస్ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి నిప్పులు చెరిగారు. కాంగ్రెస్ అంటే ఇండియన్ నేషనల్ క్లబ్ పార్టీ అని ధ్వజమెత్తారు. టీఆర్ఎస్ ఎల్పీలో టీఆర్ఎస్ ఎమ్మెల్యే విద్యాసాగర్ రావు, ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్తో కలిసి జీవన్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీది రైతు సంఘర్షణ సభ కాదు.. అది కాంగ్రెస్ కొట్లాట సభ అని విమర్శించారు. ఆయన రాహుల్ గాంధీ కాదు.. రాజరికపు గాంధీ అని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ డిక్లరేషన్ కాదు.. ఫ్రస్టేషన్ అని దుయ్యబట్టారు. ఢిల్లీ వాసి రాహుల్ గల్లీ సన్నాసి రేవంత్ను ఏం మాట్లాడాలని అడుగుతున్నారని జీవన్ రెడ్డి తీవ్ర విమర్శలు చేశారు.

**రాహుల్‌ది ఐరన్ లెగ్.. కాంగ్రెస్ ఔట్ :** రాహుల్ది ఐరన్ లెగ్ఆయన ఎక్కడ సభ పెట్టినా అక్కడ కాంగ్రెస్ ఔట్ అని జీవన్ రెడ్డి అన్నారు. రాహుల్ ఏ హోదాలో తెలంగాణకు వచ్చాడు.. ఆయన ఏమైనా కాంగ్రెస్ అధ్యక్షుడా? అని ప్రశ్నించారు. రాహుల్ ఎలా డిక్లరేషన్ ప్రకటిస్తాడని నిలదీశాడు.

**పొలిటికల్ టూరిస్టులను పట్టించుకోవద్దు :** రాష్ట్రానికి అనేక మంది పొలిటికల్ టూరిస్టులు వస్తున్నారు.. అలాంటి వారిని పట్టించుకోవాల్సిన అవసరం లేదని జీవన్ రెడ్డి సూచించారు. కేసీఆర్ పోరాటం వల్లే తెలంగాణ వచ్చిందన్నారు. కాంగ్రెస్ పార్టీకి గ్యారంటీ లేదు.. వారంటీ లేదని విమర్శలు చేశారు. రాహుల్ మీటింగ్కు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి హాజరు కాలేదన్నారు. సొంత పార్టీ నేతలే కాంగ్రెస్ను నమ్మట్లేదు.. అలాంటిది తెలంగాణ ప్రజలు ఎలా నమ్ముతారు.

# కాంగ్రెస్ నేతలకు రాహుల్ వార్నింగ్

● మీడియాకు ఎక్కితే ఉపేక్షించం ● టీఆర్ఎస్‌పై పోరాడాలి ● పనిచేసే వారికే పార్టీ టికెట్లు ● సీనియర్లు అయినా టికెట్లు రావు ● ఏడాది వరకు ప్రజా సమస్యలపై పోరాడండి ● అధికారమే లక్ష్యంగా పనిచేయండి ● అలా పనిచేస్తే ప్రజలు గుర్తిస్తారు ● పార్టీ నేతలకు అగ్ర నేత రాహుల్ దశ, దిశా నిర్దేశం ● చంచల్‌గూడ జైల్‌కు వెళ్లి ఎన్ఎస్‌యూఐ నేతల పరామర్శ ● కేసులకు భయపడకండి... అండగా నేనుంటానని భరోసా



హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధి : తెలంగాణ కాంగ్రెస్ నేతలకు ఈ పార్టీ అగ్రనేత రాహుల్‌గాంధీ మరోసారి వార్నింగ్ ఇచ్చారు. గాంధీభవన్ కాంగ్రెస్ పార్టీ నేతలతో విస్తృతస్థాయి సమావేశంలో ఆయన పార్టీ నేతలకు దశ,దిశా నిర్దేశనం చేశారు. ఈ సందర్భంగా రాహుల్‌గాంధీ మాట్లాడుతూ పార్టీ కోసం, ప్రజా సమస్యలపై పోరాటం చేసే, ప్రజల్లో మమేకం అయిన నేతలకే పార్టీ టికెట్లు వస్తుందంటూ తెలిపారు. పనిచేయకపోతే సీనియర్ నేతలకైనా టికెట్ రాదని హెచ్చరించారు. ఎన్నికల సమయంలో పార్టీ కార్యక్రమాల్లో పాల్గొనే, ఇంట్లో కూర్చునే, అలాగే హైదరాబాద్‌లో కూర్చున్న వారికి టికెట్ రాదని, జనం మధ్య ఉండి కష్టపడేవారికే టికెట్లు ఇస్తామని ప్రకటించారు.

**మీడియాకు ఎక్కితే ఉపేక్షించం... :** రాష్ట్ర కాంగ్రెస్‌నేతలు కొంత మంది మీడియాకు ఎక్కుతూ పార్టీని బజారుపాలు చేస్తున్నారని, పార్టీ పుంజుకొంటున్న సమయంలో ఇలా మీడియా ముందు మాట్లాడుతూ పార్టీకి నష్టం జరిగే విధంగా మాట్లాడున్న వారిని ఏ మాత్రం ఉపేక్షించమంటూ తీవ్రస్థాయిలో హెచ్చరించారు. కొందరు మీడియాతో ఇష్టానుసారం మాట్లాడి పార్టీకి నష్టం చేస్తున్నారని ఆక్షేపించారు. మీడియాతో ఏదిపడితే అది మాట్లాడితే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. సమస్యలుంటే అంతర్గతంగా చర్చించుకుందామన్నారు. వరంగల్ డిక్లరేషన్‌ను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పార్టీ నేతలకు రాహుల్ సూచించారు.

**రాష్ట్రంలో కుటుంబపాలన... :** పోరాడి సాధించుకున్న తెలంగాణలో కుటుంబ పాలన సాగుతోందని రాహుల్ దుయ్యబట్టారు. తెలంగాణ ఏర్పడ్డాక బాగుపడింది సీఎం కేసీఆర్ కుటుంబమేనని విమర్శించారు. భవిష్యత్లో ఎవరితోనూ పొత్తులు ఉండవని స్పష్టం చేశారు. తెలంగాణ ప్రజల్ని మోసం చేసినవారితో పొత్తులు ఉండవన్నారు. తెలంగాణకు కేసీఆర్ నష్టం చేశారని మండిపడ్డారు. కేసీఆర్ దగ్గర డబ్బు, అధికారం ఉందికానీ.. జనబలం లేదన్నారు. లక్ష్యాన్ని చేరుకోవడానికి పార్టీలో సమైక్యత అవసరమని రాహుల్ రాహుల్‌గాంధీ అభిప్రాయపడ్డారు.

**కేసీఆర్‌కు జనబలం లేదు... :** కాంగ్రెస్ ఎవరితోనూ పొత్తు ఉండదని రాహుల్‌గాంధీ స్పష్టం చేశారు. కేసీఆర్ వద్ద ధనం, అధికార బలం, పోలీసులు ఉన్నారు కానీ, జన బలం లేదని విమర్శించారు. ప్రజల కంటే మించిన శక్తి ఇంకొకటి ఏదీ ఉండదన్నారు.. వచ్చే ఎన్నికల్లో టీఆర్ఎస్, కాంగ్రెస్ మధ్య భీకర పోరాటం ఉండబోతుందని తెలిపారు. తెలంగాణ పర్యటనలో భాగంగా రెండో రోజు గాంధీభవన్లో సభ్యత్వ సమన్వయ కర్తలతో రాహుల్ భేటి అయ్యారు. టీపీసీసీ ప్రత్యేక విస్తృత సమావేశానికి రాహుల్, రేవంత్, భట్టి, కోమటిరెడ్డి, ఉత్తమ్ సహా 300 మంది ముఖ్య నేతలు హాజరయ్యారు.

**రెండో రోజు బిజీ బిజీగా రాహుల్... :** కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తెలంగాణ పర్యటనలో బిజీగా సాగింది. రెండో రోజు షెడ్యూల్ లో భాగంగా ఆయన తాను బస చేసిన హోటళ్లో పలువురు ప్రముఖులతో సమావేశమయ్యారు. మీడియా సంస్థల అధినేతలతో పాటుగా ప్రజా సంఘాల నేతలను కలిసారు. వారితో తెలంగాణ రాష్ట్ర – జాతీయ రాజకీయాల పైన చర్చించారు. తెలంగాణలో రాజకీయ పరిస్థితుల పైన పలువురు రాహుల్ కు కొన్ని సూచనలు చేసారు. అదే సమయంలో కొన్ని నివేదికలు ఇచ్చారు. రాష్ట్రంలో పరిస్థితులపై రాహుల్ ఆరా తీశారు. ప్రజా గాయకుడు గద్దర్, ప్రొఫెసర్ కంచె ఐలయ్య, ప్రొఫెసర్ హరగోపాల్ లాంటి నేతలు ఆయనను కలిసి ప్రస్తుతం రాష్ట్రంలో ఉన్న పరిస్థితులను వివరించారు. ఆ తరువాత దివంగత సీఎం సంజీవయ్యకు నివాళులర్పించిన ఆయన.. అక్కడినుంచి నేరుగా చంచల్ గూడ జైలుకు వెళ్లారు. ఈ ఉదయం కాంగ్రెస్ ఎంపీ..పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్ ఛార్జ్ మాణిక్కం ఠాగూర్ మరోసారి ములాఖత్‌కు దరఖాస్తు చేసారు. పోలీసుల నుంచి అనుమతి లభించింది. చంచల్ గూడ జైళ్లో పరామర్శ చంచల్ గూడ జైళ్లో పరామర్శించారు. జైలు లోప లకు రాహుల్ తో పాటుగా మరొకరికి మాత్రమే అవకాశం ఇవ్వటంతో.. ఆయ నతో పాటుగా సీఎల్పీ నేత భట్టి విక్రమార్క లోపలకు వెళ్లారు. అక్కడ ఎన్ఎస్ యూ నేతలను పరామర్శించారు. వారికి ధైర్యం చెప్పారు. ప్రభుత్వం అనుసరి స్తున్న ప్రజా వ్యతిరేక విధానాల పైన పోరాటం చేసే వారికి పార్టీ పరంగా అండగా నిలుస్తామని హామీ ఇచ్చారు. సాయంత్రం 6గంటలకు తిరిగి ఢిల్లీ వెళ్లారు.

తెలంగాణ నేతలను క్షమించడానికి

# రాహుల్ ఎవరు?



హైదరాబాద్, మేజర్‌న్యూస్: రాహుల్ గాంధీ ఎవరు తెలంగాణ నాయకులను క్షమించడానికి అని మంత్రి నిరంజన్ రెడ్డి ప్రశ్నించారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ...కాంగ్రెస్ పార్టీలో ఉన్నవాళ్లే బీజేపీలో చేరుతున్నారన్నారు. రెండు పర్యాయాలు క్షమించకనే ఓడగొట్టారని అన్నారు. ఈ ఎనిమిదేళ్లలో ప్రజలకు చేయాల్సింది తాము చేస్తున్నామని స్పష్టం చేశారు. మీ పాలిత రాష్ట్రాల్లో ఇక్కడ అమలు చేస్తున్న పథకాలు ఉన్నాయా? అని ప్రశ్నించారు. పంజాబ్‌లో కాంగ్రెస్ పార్టీని ఈడ్చితన్నారన్నారు. తెలంగాణలో పరిపాలన సవ్యంగా సాగుతోందని తెలిపారు. రైతులకు సంక్షేమం సక్రమంగా జరుగుతోందన్నారు. రాహుల్ ఇక్కడ రైతు డిక్లరేషన్ ఏం చేస్తారని మంత్రి నిలదీశారు. జాతీయ నాయకులు ఎవరో ఎవరో వచ్చి ఇక్కడ మాట్లాడుతున్నారని మండిపడ్డారు. రుణమాఫీ చేసి చూపిస్తామని స్పష్టం చేశారు. తమరు చెప్పేవి అన్ని మోసాలే, అబద్దాలే అని అన్నారు. తెలంగాణ ప్రజల ఆకాంక్ష తెలియదని, ఏదో గంభీరంగా మాట్లాడితే ప్రజలు నమ్మరని చెప్పుకొచ్చారు. 60 ఏళ్ల కాంగ్రెస్ మోసాన్ని చీల్చి తెలంగాణ సాధించుకున్నామన్నారు. పోరాటాలు, త్యాగాలు, బలిదానాలతో స్వరాష్ట్రం సిద్ధించిందని అన్నారు. నిన్న మొన్న కాంగ్రెస్‌ను అమ్మానాభూతులు తిట్టిన వాళ్లే ఇవాళ పార్టీ సారథులుగా ఉన్నారని మంత్రి నిరంజన్ రెడ్డి వ్యాఖ్యానించారు.

## కాంగ్రెస్ పార్టీ వరంగల్ డిక్లరేషన్ సాధ్యం కానిది




హైదరాబాద్, మేజర్‌న్యూస్: వరంగల్ సభలో రాహుల్ గాంధీ ప్రకటించిన డిక్లరేషన్ ఆచరణ సాధ్యం కానిదని పశుసంవర్ధక శాఖ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. శనివారం టీఆర్ఎస్ఎల్పి లో ఎమ్మెల్సీ ప్రభాకర్, ఎమ్మెల్యేలు మాగంటి గోపీనాథ్, దానం నాగేందర్, కాలేరు వెంకటేష్, ముఠా గోపాల్‌లతో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తలసాని మాట్లాడుతూ డిక్లరేషన్ రాష్ట్రానికి సంబంధించిందా?, దేశానికి సంబంధించిందా స్పష్టత లేదని అన్నారు.రాష్ట్ర బడ్జెట్ ఎంత? హామీల అమలు కు అయ్యే ఖర్చు ఎంత? రాహుల్ గాంధీ పార్ట్ టైం పొలిటీషియన్ అని ఎద్దేవా చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాతనే వ్యవసాయం లాభసాటిగా మారిందన్నారు. 60 సంవత్సరాలు అధికారంలో ఉన్న మీరు ఏం చేశారో చెప్పగలరా? నిజంగా రైతులపై ప్రేమ ఉంటే ఢిల్లీలో రైతులకు మద్దతుగా ధర్నా చేస్తే ఎక్కడికి పోయారని ప్రశ్నించారు.పదే పదే తెలంగాణ రాష్ట్రం ఇచ్చామని కాంగ్రెస్ నేతలు చెపుతున్నారు. నాయకత్వంలో ప్రజలు చేసిన పోరాటానికి తలొగ్గి తెలంగాణ రాష్ట్రం ఇచ్చారనే విషయం గుర్తుంచుకోవాలన్నారు.కేంద్రం తీసుకొచ్చిన నల్ల చట్టాలను రైతుల పోరాటంతోనే వెనక్కు తీసుకొంది.తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాలలో ఎంతో అభివృద్ధి సాధించింది.ఢిల్లీ నుండి నేతలు రాష్ట్రానికి టూరిస్టులుగా వచ్చి వెళుతున్నారు. ప్రజలకు ఒరిగేదేమీ లేదని ఆయన స్పష్టం చేశారు.

# మమ్మీ చేతిలో రిమోట్, డమ్మీ చేతిలో పాలన

● రాహుల్ పర్యటనపై మంత్రి కేటీఆర్ వ్యంగ్యాస్త్రాలు ● ఏ హోదాలో రాహుల్ రాష్ట్రానికి వచ్చిండు? ● కాంగ్రెస్ అవుట్‌డేటెడ్ పార్టీ

హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధి : కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ ఓ అజ్ఞాని అని మంత్రి కేటీఆర్ విమర్శించారు. రాహుల్ ఏ హోదాలో తెలంగాణకు వచ్చాడో చెప్పాలని ప్రశ్నించారు. కాంగ్రెస్ ఔట్‌డేటెడ్ పార్టీ అని, సొంత ప్రధాని తెచ్చిన ఆర్డినెన్స్‌ను గౌరవించలేని వ్యక్తి రాహుల్ అంటూ దుయ్యబట్టారు. రిమోట్ కంట్రోల్ పాలన ఎవ్వరిదని ప్రశ్నించిన కేటీఆర్.. మమ్మీ చేతిలో రిమోట్ ఉంటే, డమ్మీ చేతిలో పాలన ఉంటుందని వ్యంగ్యాస్త్రాలు సంధించారు. కాంగ్రెస్ అంటేనే స్కాం పార్టీ, కాంగ్రెస్ ఆలిండియా అలిగేషన్ పార్టీ అంటూ విమర్శలు గుప్పించారు.

**మాకు ఆ ఖర్మ పట్టలేదు...**

ఏ పార్టీకీ బీటీమ్, సీ టీమ్‌గా ఉండాల్సిన కర్మ టీఆర్ఎస్‌కు పట్టలేదని కేటీఆర్ స్పష్టం చేశారు. ఎమ్మెల్యేలను కొంటూ పట్టుబడ్డ వ్యక్తిని పక్కన పెట్టుకుని మాట్లాడతారా అని మండిపడ్డారు. కేసీఆర్ రాజు అయితే అవినీతి పీసీసీ చీఫ్ బయట ఉంటాడా అని ప్రశ్నించారు. రైతు డిక్లరేషన్ పాత చింతకాయ పచ్చడి లాంటిదని, దమ్ముంటే కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో దళితబంధు, రైతు బంధు అమలు చేసి చూపించాలని సవాల్ విసిరారు. వడ్ల విషయంలో రాష్ట్ర రైతులకు అన్యాయం జరుగుతుంటే రాహుల్ ఎందుకు మాట్లాడలేదు.



**రాహుల్ అజ్ఞాని.. గాంధీ భవన్‌లో గాడ్సే ....**
: కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ, టీ పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డిపై టీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. వరంగల్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కేటీఆర్ మాట్లాడారు. బీజేపీకి వత్తాసుగా మాట్లాడితే ఊరుకోను అని రాహుల్ గాంధీ నిన్నటి వరంగల్ సభలో మాట్లాడిండు అని కేటీఆర్ గుర్తు చేస్తూ.. గాంధీ భవన్‌ను గాడ్సేకు అప్పజెప్పావని తీవ్ర విమర్శలు చేశారు. ఆర్ఎస్ఎస్ భావజాలాన్ని నరనరాన నింపుకున్న వ్యక్తికి అప్పజెప్పావు. నీవు ఏం తెల్వనోనివి. రాసిస్తే చదివి పోయే వ్యక్తివి. అభం శుభం తెలియని అమాయకుడివి అజ్ఞానివి.. అంతకే ఉంటే మంచిదని రాహుల్‌ను కేటీఆర్ హెచ్చరించారు. నీ ముత్తాత మోతీ లాల్ నెహ్రూ నుంచి మొదలుపెడితే జవహర్ లాలా నెహ్రూ, ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీ, సోనియా గాంధీ, తర్వాత నువ్వు.. రాజరికం మాదిరిగా ఉన్నారు. మీరు ఇక్కడికి వచ్చి రాజులు అని మాట్లాడటం సరికాదన్నారు. ఒక వేళ కేసీఆర్ నియంత అయితే.. పొద్దునే లేస్తే తిట్టుడు ప్రోగ్రామ్ పెట్టుకునే వారు ఇక్కడే ఉండేవారా? ఈ ఆటలు సాగుతాయా? అని ప్రశ్నించారు. కేసీఆర్ను క్షమించం అని అంటడు. టీఆర్ఎస్తో పొత్తు పెట్టుకోం అని అంటుండు. ఈ దేశంలో కాంగ్రెస్తో పొత్తు పెట్టుకునే వారు లేరు. అమేథిలోనే గెలవలేవు. నువ్వు తెలంగాణకు వచ్చి పీకి పందిరి వేస్తావా? అని రాహుల్ను కేటీఆర్ దుయ్యబట్టారు.

## మలక్‌పేటలో భారీ అగ్నిప్రమాదం



హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధి : మలక్‌పేట పోలీస్ స్టేషన్ పరిధిలోని ఫరహత్ ఆస్పత్రిలో భారీ అగ్ని ప్రమాదం జరిగింది. ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. వెంటనే అప్రమత్తమైన ఆస్పత్రి సిబ్బంది రోగులను మరో భవనంలోకి తరలించారు. ఘటనపై సమాచారం అందుకున్న ఫైర్ సిబ్బంది సకాలంలో మంటలను అదుపు చేశారు. దీంతో పెనుప్రమాదం తప్పింది. షార్ట్ సర్క్యూట్ కారణంగానే ప్రమాదం జరిగినట్లు ప్రాథమిక సమాచారం.

# రాజకీయ లబ్ధి కోసం యాదాద్రిపై విమర్శలా?

● చిన్న చిన్న సమస్యలను కూడా భూతద్దంలో చూపెట్టే ప్రయత్నం సరికాదు ● పవిత్రమైన ఆలయ ప్రతిష్ఠను దెబ్బతీసే ప్రయత్నాలు మానుకోవాలి ● యాదాద్రిలో కొనసాగుతున్న పనులపై మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి సమీక్ష

హైదరాబాద్, మేజర్‌న్యూస్: ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీ లక్ష్మినర్సింహా స్వామి ఆలయంలో భక్తుల సౌకర్యాల కల్పన, ప్రస్తుతం కొనసాగుతున్న పనులపై శనివారం దేవాదాయ శాఖ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. అరణ్య భవన్ లో నిర్వహించిన ఈ సమావేశానికి దేవాదాయ శాఖ కమిషనర్ అనిల్ కుమార్, వైటీడీఏ వైస్ చైర్మన్ కిషన్ రావు, ఆర్ బీ ఈఎన్సీ గణపతి రెడ్డి, ఎస్ఈ వసంత్ కుమార్, ఆలయ ఇంచార్జీ ఈవో రామ కృష్ణ, ఇతర అధికారులు హాజరయ్యారు. క్యూ కాంప్లెక్స్ లో తాగునీటి ఇబ్బందులు లేకుండా చూడటం, వాష్ రూమ్స్ లో పరిశుభ్రత, కొండ పైన చలువ పందిళ్ళు ఏర్పాటు, మురుగునీటి కాల్వల నిర్వహణ, క్యూ కాంప్లెక్స్ లో ఫ్యాన్ల నిర్వహణ సక్రమంగా ఉండేలా చూడటం, వృద్ధులు, వికలాంగులకు వీల్ చైర్లు అందుబాటులో ఉండేలా చూడటం, కొండ కింద మొబైల్ టాయిలెట్స్ ఏర్పాటు, ఇతర వసతులు ఏర్పాటు పై సమావేశంలో చర్చించారు. అకాల వర్షం వల్ల ఉత్పన్నమైన సమస్యలు, పునరుద్ధరణ చర్యలను మంత్రి అడిగి తెలుసుకున్నారు. కూలిన పందిళ్లు, వాననీటి లీకేజీలు, ఇతర నష్టాలపై ఆరా తీశారు. ఇలాంటి సమస్యలు భవిష్యత్ లో పునరావృతం కాకుండా వర్షకాలంలోగా వాటిని అధిగమించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. మౌలిక వసతులపై ప్రధానంగా దృష్టి పెట్టాలని, సామన్య భక్తులకు శీఘ్రదర్శనం జరిగేలా చూడాలన్నారు.ప్రధాన ఆలయంతో పాటు మిగితా నిర్మాణాలు నూతనంగా చేపట్టినందు వల్ల కొన్ని రోజుల పాటు నిర్వహణలో పురోగతి చూపిస్తూ ముందుకు వెళ్ళాల్సి ఉంటుందని, దీన్ని పెద్ద తప్పిదంగానో లేదా పొరపాట్లుగా చూడాల్సిన లేదని అభిప్రాయపడ్డారు. సర్దుబాటు సమయంగా దీన్ని భావించి, అన్ని అడ్డంకులను అధిగమించి అద్భుతమైన వసతులు కల్పించే దిశగా ప్రభుత్వం పని చేస్తుందని స్పష్టం చేశారు. భక్తులు క్యూ లైన్లలో ఎక్కువ సమయం వేచి ఉండకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు.క్యూ లైన్లు, ఆలయ ప్రాంగణంలో వేచి ఉన్న అన్ని సమయాలలో భక్తులకు మంచినీరు అందించాలని, అదేవిధంగా భక్తులు ఎండవేడిమి నుంచి సేద తీరేవిధంగా అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. వసతి కల్పనలో ఆలస్యం లేకుండా తగు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.అనంతరం మంత్రి మాట్లాడుతూ... యాదాద్రిని ప్రపంచ స్థాయి పుణ్యక్షేత్రంగా తీర్చిదిద్దడానికి సీఎం కేసీఆర్ యాదాద్రి ఆలయ పునర్నిర్మాణం చేశారన్నారు. స్వయంభు దర్శనాల ప్రారంభం తర్వాత అక్కడ చిన్న చిన్న సమస్యలు ఉత్పన్నం అవుతు న్నాయని, ఒక్కొక్కటిగా వాటిని పరిష్కరిస్తూ సమస్యలను అధిగమిస్తున్నామని తెలిపారు.



గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ GHMC
సూపరింటెండింగ్ ఇంజనీర్ వారి కార్యాలయం, శేరిలింగంపల్లి జోన్ :GHMC
'ఇ' ప్రొక్యూర్‌మెంట్ ప్రకటన
నిట్ నెం.06/SE/SLPZ/GHMC/2022-23, తేదీ: 07-05-2022
పని పేరు: సర్కిల్-20 & సర్కిల్-21, SLPZ, GHMCలో (4 అంశాలు) BT రోడ్లు వేయడం, మినీ మొబైల్ మాన్‌సూన్ ఎమర్జెన్సీ టీమ్‌లను ఏర్పాటు చేయడం, మాన్‌సూన్ గ్రీవెన్స్ సెల్ ఫిర్యాదుల కోసం మెషినరీ మరియు మెటీరియల్‌ని అందించడం.. **అంచనా వ్యయం (రూ. లక్షలలో) : 365.00 లక్షలు, బిడ్ స్వీకరణకు ప్రారంభ/ఆఖరి తేదీ మరియు సమయం :** 10-05-2022 మ॥ 3.00 గం॥ల నుండి 19-05-2022 మ॥ 3.30 గం॥ల వరకు. **అధికారి పేరు మరియు చిరునామా:** సూపరింటెండిగ్ ఇంజనీర్, ఎస్ఎల్‌పి జోన్, GHMC, సెల్: 7331186858
సం/- సూపరింటెండింగ్ ఇంజనీర్, శేరిలింగంపల్లి జోన్, GHMC
DIPR.RO.No.1178-PP/CL/Advt/1/2022-23, Dt : 07-05-2022

గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ GHMC
నిట్ నెం.EE/03/DIV-XI/(RJNR)/GHMC/2022-23, తేదీ: 07-05-2022
**నిట్ నెం. 03, పని పేరు:** 1 నం. స్లమ్ టీమ్ యొక్క ఎంగేజింగ్ పని కోసం (21 మంది కార్మికులు+1 సూపర్‌వైజర్) రాజేంద్రనగర్ సర్కిల్‌లో GHMC కోర్ MCH సర్కిల్‌లతో సమానంగా ఒక సూపర్‌వైజర్ 01-04-2022 నుండి 30-04-2022 & 01-05-2022 నుండి 31-05-2022 వరకు) **అంచనా వ్యయం : రూ. 8,73,542/- బిడ్ స్వీకరణకు ప్రారంభ తేదీ మరియు సమయం :** 07-05-2022 మ॥ 2.30 గం॥లకు. **బిడ్స్ స్వీకరణకు చివరి తేదీ మరియు సమయం:** 11-05-2022 మ॥ 2.45 గం॥లకు. **అధికారి పేరు మరియు చిరునామా:** ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, రాజేంద్రనగర్ డివిజన్ నెం. 11, GHMC, సెల్: నెం. 9989930608, ఇ-మెయిల్ ఐడి: eec11.ghmc2@gmail.com
సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, డివిజన్ -XI (రాజేంద్రనగర్), GHMC
DIPR.RO.No.1164-PP/CL/Advt/1/2022-23, Dt : 07-05-2022

# రాహుల్ డిక్లరేషన్‌లో కొత్తదనం ఏం లేదు



హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధి : రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ గతంలోనే డిక్లేర్ చేసి ఇప్పటికే విజయవంతంగా అమలు చేస్తున్న వ్యవసాయ విధానాన్ని రాహుల్ గాంధీ వరంగల్ డిక్లరేషన్ పేరిట ప్రకటించారని, ఇందులో కొత్త దనం ఏమీ లేదని రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు వినోద్ కుమార్ పేర్కొన్నారు. ఎలాంటి ప్రిపరేషన్ లేకుండా రాష్ట్ర పర్యటనకు వచ్చిన రాహుల్ గాంధీకి రాష్ట్రం పట్ల, రైతుల పట్ల ఉన్న వైఖరి ఏమిటో వరంగల్ సభ ద్వారా తేటతెల్లం అయిందన్నారు.

**తెలంగాణ వ్యవసాయ విధానం యావత్ దేశానికి ఆదర్శం..**

సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న వ్యవసాయ విధానం యావత్ దేశానికి ఆదర్శంగా నిలిచిందని, ఇదే విషయాన్ని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అధ్యక్షతన ఉన్న నీతి ఆయోగ్ పలుమార్లు ప్రశంశలు కురిపించిందని వినోద్ కుమార్ గుర్తుచేశారు. సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న వ్యవసాయ విధానాన్ని రాహుల్ గాంధీ అనుసరించారని ఆయన అన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ, కాంగ్రెస్ నాయకులు రాహుల్ గాంధీ సహా దేశవ్యాప్త పార్టీల నాయకులు కేసీఆర్ వ్యవసాయ విధాన మార్గాన్ని అనుసరించక తప్పని పరిస్థితి నెలకొందని వినోద్ కుమార్ స్పష్టం చేశారు. టీఆర్ఎస్ పథకాలనే ప్రకటించారు.

రాష్ట్ర ప్రభుత్వం అమలుచేస్తున్న పథకాలనే రాహుల్ గాంధీ వరంగల్ సభలో ప్రకటించారని వినోద్ కుమార్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం రైతుబంధు, రైతు బీమా వంటి పథకాలు ఇప్పటికే అమలు చేస్తోందని, ఇదే విషయాన్ని కాంగ్రెస్ పార్టీ వరంగల్ డిక్లరేషన్ లో ప్రకటించిందని గుర్తు చేశారు. రైతుల పాలిట ప్రాణ సంకటంగా మారిన నకిలీ విత్తనాలు, నకిలీ పురుగు మందుల విక్రయదారుల ఆట పట్టించేందుకు రాష్ట్ర ప్రభుత్వం పీడీ యాక్ట్ ను ఇప్పటికీ అమలు చేస్తోందని, ఇదే విషయాన్ని కాంగ్రెస్ తన డిక్లరేషన్లో చెప్పిందని ఆయన తెలిపారు.

**పట్వారి వ్యవస్థ తీసుకొచ్చేందుకు కుట్ర**

రాష్ట్రంలో పుష్కలంగా సాగునీరు సౌకర్యం కల్పిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ మాత్రమేనని వినోద్ కుమార్ తెలిపారు. కాళేశ్వరం, పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకాల ద్వారా సాగునీరు అందిస్తున్నామని, కానీ కాంగ్రెస్ డిక్లరేషన్లో కొత్తదనం ఏమీ లేదని వినోద్ కుమార్ పేర్కొన్నారు. ధరణి పోర్టల్ ద్వారా రెవెన్యూ రికార్డులన్నింటిని, భూముల వివరాలన్నీ పక్కాగా పొందుపరుస్తున్నామని తెలిపారు. కానీ కాంగ్రెస్ వరంగల్ డిక్లరేషన్ ద్వారా మళ్లీ పట్వారి వ్యవస్థను తీసుకువచ్చేందుకు కుట్ర పన్నుతున్నట్లుగా స్పష్టమవుతోందని వినోద్ కుమార్ అన్నారు.

**ఆ పరిశ్రమలు మూతపడటానికి కాంగ్రెస్సే కారణం..**

రాష్ట్రంలో చక్కెర కర్మాగారాలు సహా అనేక పరిశ్రమలు మూతపడటానికి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వమే ప్రధాన కారణమని వినోద్ కుమార్ ఆరోపించారు. ఇప్పుడు ఏ ముఖం పెట్టుకొని మూతపడిన పరిశ్రమలను తెరిపిస్తామని అంటున్నారని నిలదీశారు. రాష్ట్రంలో రైతులు పండించిన ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తోందని, కోవిడ్ కష్టకాలంలో కూడా రాష్ట్ర ప్రభుత్వం రైతుల వద్దకు వెళ్లి ప్రతి కొనుగోలు చేసిందని వినోద్ కుమార్ గుర్తు చేశారు. రైతులను ఆదుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుంటున్నదని ఆయన తెలిపారు. రైతులను, ప్రజలను మోసం చేసే మాటలు కట్టిపెట్టాలని వినోద్ కుమార్ కాంగ్రెస్ పార్టీ అధినేత రాహుల్ గాంధీకి సూచించారు.

HARIOM®

Hariom Pipe Industries Limited

CIN: L27100TG2007PLC054564
Reg Office: 3-4-174/12/2, 1st Floor, Samarpan, lane beside Spencers Pillar No. 125, Attapur, Hyderabad - 500048

EXTRACT OF AUDITED FINANCIAL RESULTS FOR THE QUARTER AND YEAR ENDED 31st MARCH 2022

(Figures in INR Lakhs,Except EPS)

| S.No | Particulars | Quarter Ended | | | Year Ended | |
|---|---|---|---|---|---|---|
| | | 31.03.2022 | 31.12.2021 | 31.03.2021 | 31.03.2022 | 31.03.2021 |
| | | Audited | Un-Audited | Un-Audited | Audited | Audited |
| 1 | Total Income | 12,421.02 | 10,791.27 | 9,371.33 | 43,328.15 | 25,482.31 |
| 2 | EBITDA | 1,719.90 | 1,577.49 | 1,266.19 | 5,883.42 | 3,496.72 |
| 3 | Net Profit/ (Loss) before tax | 1,311.35 | 1,172.23 | 921.58 | 4,254.19 | 2,119.74 |
| 4 | Net Profit/ (Loss) after tax | 976.94 | 931.89 | 676.23 | 3,195.72 | 1,513.20 |
| 6 | Total Comprehensive Income for the period | 969.72 | 932.35 | 676.84 | 3189.89 | 1515.67 |
| 7 | Equity Share Capital | 1,697.62 | 1,697.62 | 1,696.12 | 1,697.62 | 1,696.12 |
| 8 | Other Equity | - | - | - | 8,404.05 | 5,382.82 |
| 9 | Earnings per share (face value of Rs10/- each) (for continuing and discontinuing operations) (Annualised) | | | | | |
| | Basic (Rs.) | 23.34 | 21.78 | 16.35 | 18.83 | 10.64 |
| | Diluted ( Rs.) | 23.34 | 21.78 | 16.35 | 18.83 | 9.8 |

Note: The above is an extract of the detailed format of results filed with Stock Exchanges under Regulations 33 of SEBI (Listing Obligations and Disclosure Requirements) Regulations, 2015. The full format of audited financial results available of the websites of the Stock Exchages.

For and On behalf of Board of Directors
Hariom Pipe Industries Limited
Sd/-
Rupesh Kumar Gupta
Managing Director
DIN: 00540787

Hyderabad
May 6, 2022

